# తొలి అనుభవం

అది శోభనం గది.

గదిలోని మల్లెపూల అలంకరణ, సుగంధాల పరిమళాలు, మిఠాయిల సువాసనలు వీటన్నింటినీ మించి ఆ గదిలో నూతన దంపతులు అతీతమైన రుచిలో వున్నారు. వాళ్ళకు వాస్తవ ప్రపంచంతో సంబంధం లేనట్టుగా వుంది.

శరీరంలో అధికమైన వేడి వున్నప్పుడు పిచ్చెక్కినట్టుంది. ఆ వేడి నార్మల్‌కి చేరేక ఎంతో హాయిగా వుంటుంది. అలాంటి స్థితికి ఆ నూతన దంపతులు వచ్చారులాగుంది. అతను లేచి సిగరెట్ ముట్టించి దాదాపు సగం సిగరెట్ అయ్యేవరకూ ఒకే ఒక దమ్ము లాగేడు. ఆనందాతిరేకంతో వుండాల్సిన అతని ముఖం చాలా చికాకుగా వుంది.

"ఏయ్ ఇది నీకు మొదటి అనుభవమేనా?"

"—" అప్పటివరకూ అతని చేష్టలకు బలి అయిపోయిన ఆ అమ్మాయి మారు పల్కలేదు.

"మాట్లాడవేం? ఇది నీకు మొదటి అనుభవమేనా?"

"అవును."

"అబద్ధం చెప్పద్దు. నాకు ఎంతో మంది స్నేహితులు చెప్పారు. నేను ఎన్నో పుస్తకాలు చదివాను మొదటి అనుభవంలో వున్న మజా. కాని నువ్వు సెకండ్ హేండ్‌లా కనిపిస్తున్నావ్ నాకు. ఛీ, వెధవ సంత, మా అమ్మ వినలేదు. "బాగా చదువుకున్న పిల్ల" అని మోజుపడింది. ఆ అమ్మాయి అన్నింటికి మౌనంగా వుంది. "ఈ మొదటి అనుభవం సంగతేమిటి?" ఆమెకు అర్థం కావడం లేదు. తన మనస్సులో అప్పటివరకూ వున్న మధురమైన ఊహలు సుడిగుండాలై ఆమె కళ్ళల్లోంచి పొంగివస్తున్నాయి బయటికి, ఏడ్వ సాగింది.

"ఆడ....లకు ఈ ఏడుపు ఒకటి. నీకు, నాకు రామ్,రామ్. నేను మా ఇంటికి వెళ్ళిపోతున్నాను. పన్నెండు గంటలకు బస్ వుంది. నీ దారి, నా దారి వేరు. నేను మళ్ళీ పెళ్ళి చేసుకుంటాను. మీవాళ్ళు నన్ను మోసం చేశారు."

ఆ అమ్మాయిలో కదలిక వచ్చింది. అతని కాళ్ళు పట్టుకుంది.

"ఏవండీ, నేను మగాడిని ఇంతవరకూ ఎరగను. ఇప్పుడే వెళ్ళిపోకండి అందరూ ఏమైనా అనుకుంటారు. మీరు అన్నట్టుగానే ఉదయం వెళ్ళిపోదురుగాని."

ఏమనుకున్నాడో ఏమో, మంచం మీద పడుకున్నాడు. అతనికి నిద్ర పట్టేసింది.

కాని-ఆ అమ్మాయి హృదయంలోస ప్త సముద్రాలు భీకరంగా ఘోషిస్తున్నాయి. తన జీవితం బుగ్గి అయిపోయింది. కాని, ఈ దుర్మార్గుడు తన మీద ఒక ముద్రవేసి వెళ్ళిపోతున్నాడు. దర్జాగా మళ్ళీ పెళ్ళి చేసుకుంటాడు. ఆడదానికి పెళ్ళి అయినట్టు గుర్తుగా మెళ్ళో మంగళ సూత్రాలు, నల్లపూసలు, కాళ్ళకు మట్టెలు. కాని, మగాడికి అలాంటి గుర్తులేవీ లేవే. ఈ లాభంతో మగాడు ఏ వయస్సులోనైనా సరే మళ్ళీ పెళ్ళికి సిద్ధం. అదే మగాడికి పెళ్ళి అయినప్పుడు ఏదైనా గుర్తు పెడితే ఎంత బాగుంటుంది.? ఎంత చదువుకున్నా ఆడవాళ్ళ బ్రతుకులు ఇలా ఎందుకు అయిపోతున్నాయి?

పంచెకట్టుతో నిద్రపోతున్న అతన్ని మంచానికి పై కండువాతోను, దుప్పటితోను కట్టేసింది. మంచి నిద్రలో వున్నాడు. అందగాడు, తెల్లని ముఖం, గిరజాల జుట్టు-ఆ అందం చూసే మోసపోయింది.

ఆ అమ్మాయి అతను కాల్చే సిగరెట్ తీసుకుంది. నోట్లో పెట్టుకుని వెలిగించుకుంది. లోపలకి పొగ లాగేసరికి దగ్గు వచ్చింది. మేలుకున్నాడు. "ఏమిటిది" అన్నాడు. నోట్లో గుడ్డ కుక్కింది.

బాగా లోపలకు పొగపీల్చింది. సిగరెట్ ఎర్రగా కాలింది. అతని నుదుటి మీద బొట్టులాగా, బుగ్గల మీద, ముక్కుమీద, ఛాతీమీద, మోచే

తులు మీద, ఇంకా ఎక్కడ బాగా కనిపిస్తుందో అక్కడ సిగరెట్‌తో వాతలు పెట్టింది.

"ఇదిగో మిస్టర్, నీకు నాతో పెళ్ళి అయినట్టుగా గుర్తులు పెట్టాను నీ పంటి నిండా. మళ్ళీ పెళ్ళి చేసుకునే ముందు ఈ వాతలు ఏమిటని అడుగుతారు. అప్పుడు ఇలాగ నన్ను పెళ్ళి చేసుకున్నట్టు "తొలి అనుభవంలా లేదని" నన్ను వదిలేసినట్టు మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నానని చెప్పు. తెలిసిందా బాస్టర్డ్! నీకు తొలి అనుభవం అంటే తెలుసునా? ఎంత మంది అమ్మాయిలతో తొలి అనుభవం చవిచూశావ్? రాస్కెల్!" అంటూ పళ్ళు కొరుకుతూ సిగరెట్ అతని కళ్ళ దగ్గరకు తీసుకు వెళ్ళబోయి ఆగిపోయింది.

బయటకు వెళ్ళబోతూ అతని నోట్లో గుడ్డ తీసేసి తలుపు దగ్గరకు వేసి వెళ్ళిపోయిందా అమ్మాయి.

—o—

## డాగ్ టెయిల్

సమయం రాత్రి పదిగంటలు.

స్థలం మూర్తి పడక గదిలో డబుల్‌కాట్. డబుల్‌కాట్ మీద మెత్తని పరుపు, మెత్తని పరుపుమీద మెత్తని, సుతిమెత్తని భార్యామణి.

ఆమె అటుతిరిగి పడుకుంది. మూర్తికి మన్మథబాణాల జోరు మొదలైంది. అతని భార్యకి ఇవేమీ పట్టనట్లుగా పడుకుంది.

మూర్తి మొదటి ప్రయత్నంగా ఆమెమీద చేయి వేశాడు.

బ్యాట్‌మెంటన్‌లో అవతల కోర్టులోకి వెళ్ళిన బంతిలా మూర్తి చెయ్యి విసురుగా వెనక్కి తిరిగి వచ్చింది—అయినా తనలోని కాముని పోరు పడలేక మళ్ళీ ఇంకో ప్రయత్నం చేశాడు. ఇందుకు ముందుకన్నా వేగంగా చెయ్యి వెనక్కు తిరిగి కొట్టబడింది.

చెయ్యి వెయ్యడమేమిటి? తన భార్యమీద తనకు సర్వాధికారాలు